# ఇస్లాం పునాదులు

عَنِ ابْنِ عُمَرَ ﵄ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: **(بُنِيَ الْإِسْلَامُ عَلَى خَمْسٍ شَهَادَةِ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ وَإِقَامِ الصَّلَاةِ وَإِيتَاءِ الزَّكَاةِ وَحَجِّ الْبَيْتِ وَصَوْمِ رَمَضَانَ).**

**18- "ఇస్లాం పునాది ఐదు విషయాలపై ఉంది: అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు మరొక్కడు లేడు అని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ దాసుడు మరియు ప్రవక్త అని సాక్ష్యమిచ్చుట. నమాజ్ స్థాపించుట. జకాత్ చెల్లించుట. హజ్ చేయుట. రమజాను మాసమెల్లా ఉపవాసముండుట".** (ముస్లిం 16, బుఖారి 8).

*ఈ హదీసులో:*

సత్కార్యాల్లో కొన్నిటకి మరికొన్నిటిపై ఘనత గలదు. అందులో కొన్ని ముఖ్యమైనవి అయితే మరికొన్ని అతిముఖ్యమైనవి. అందు లో పునాదులు (మౌలిక విషయాలు), విధులు, సున్నతులు కూడా ఉన్నాయి. అయితే ఇస్లామీయ పునాదులు ఐదున్నాయి. కొందరు ఐదుకంటే ఎక్కువ అని, మరి కొందరు అంతకు తక్కువ అని చెప్పారు. (కాని నిజమైన మాట ఐదే). ఆచరణలు విశ్వా సములో పరిగణించబడతాయి. 'ముర్జియా' పేరుగల ఓ వర్గం యొక్క అభిప్రాయం దీనికి భిన్నంగా ఉంది. కాని వారి అభిప్రాయం తప్పు. పవిత్ర వచనం (లాఇలాహ ఇల్లల్లాహ్) యొక్క సాక్ష్యం పలకడంలో తటపటాయించడంగాని, ఆలోచనలుగాని ఉండకూడదు. ఇస్లామీయ పునాదులను పాటించువాడు ముస్లిమనబడును. అతడు వాటిని (మనస్ఫూర్తిగా కాకుండా) బాహ్యా రూపంలో పాటిస్తే అతడు బాహ్య రూపంలో ముస్లిం అగును. మనస్ఫూర్తిగా పాటిస్తే బాహ్యాంతరంగా నిజమైన ముస్లిం అగును. కొందరు ఉల్లేఖకులు హదీసు భావాన్ని దృష్టిలో ఉంచుకొని ఉల్లేఖిస్తారు. అందుకే కొన్ని ఉల్లేఖనాల్లో ఉపవాస ప్రస్తావన హజ్ కు ముందు ఉంది. అయితే మొదటి పునాది "లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్" సాక్ష్యం పలకనిదే ఇతర ఏ ఆచరణ నిజము కాదు. అంగీకారయోగ్యం పొందదు.